# వెళ్ళిపోయే వ్యక్తులు

[స్థలం. కాఫీహౌస్. ఒక బల్లదగ్గర యిరువుగా కుర్చీలు వేసుకుని ఆరుగురు మనుషులు కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ వుంటారు.]

సుబ్బారావు: ఆవెడుతున్నాడే ఎవడు వాడు?

రామారావు: వాడా? వాడిపేరు కోటిలింగం.

ముకుందరావు: వాడి పెళ్ళమే కదూ...

సుబ్రహ్మణ్యం: ఎందుకూ మొహమాటం. వాడి పెండ్లామే లేచిపోయింది.

శేఖరం: ఎక్కడికీ?

రాములింగం: స్వర్గానికి.

సుబ్బా: అంటే?

రామ: సుఖం ఎక్కడ వుంటే అదే స్వర్గమన్నారు.

రామా: రండి రండి పంతులుగారూ!

పంతు: ఇక్కడ చోటువుందా? ఇప్పటికే చాలామంది యిరుక్కున్నట్లున్నారే.

రామా: అట్టే లేములెండి. అరుగురం... ఆకుర్చీ యిలా లాక్కుని కూర్చోండి. వీరు రామన్న పంతులుగారు. వీళ్ళంతా నా మిత్రులు.

పంతు: చాలా సంతోషం నాయనా! మిమ్మల్ని కలుసుకున్నందుకు.

సుబ్బా: బాయ్. మరో కాఫీ తీసుకురా.

పంతు: పాట్ కాఫీ అయితే దోసు చాలుతుంది ... మీరంతా మళ్ళీ ఓమారు పుచ్చుకోరూ.

శేఖ: ఇప్పటికి రెండుమార్లు అయింది.

పంతు: పాడు కాఫీ లొచ్చి ప్రాణాలు తీస్తున్నాయి.

సుబ్బా: మరి తమరు...?

పంతు: ఏం చేస్తాం? కాలానికి ఎదురీదుతామా?

ముకుం: బాగా సెలవిచ్చారు.

పంతు: కొంచెం పంచదార పట్టా... మా అమ్మాయి పెళ్ళి పెద్ద సమస్య అయిందోయి.

రామా: ఇంకా కుదర లేదూ?

పంతు: కట్నాల దగర పేచీ లొస్తున్నాయి.

రామ: బిల్లు ప్యాసు అయిందిగా.

పంతు: అసెంబ్లీలో.

సుబ్బా: పంతులుగారు చమత్కారంగా మాట్లాడతారు.

పంతు: ఏమ్రా, మీలో ఎవరెవరికి పెళ్ళిళ్ళయినాయి?

ముకుం: నాకు యిద్దరు పిల్లలు.

రామ: నా పెళ్ళి సెటిల్ అయింది.

రామా: నా విషయం తమకు తెలియనే తెలుసును.

శేఖ: మా కులం వేరు.

సుబ్బా: నేను పెళ్ళి చేసుకోదల్చ లేదు.

రామా: ఇంక సుబ్రహ్మణ్యంవున్నాడు.

రామ: అవును. సుబ్రహ్మణ్యం వున్నాడు.

సుబ్ర: నేను... నేను...

పంతు: చెప్పు నాయనా? సంకోచం దేనికి?

సుబ్బా: సుబ్రహ్మణ్యానికి మంచి ఆశయాలున్నాయి.

సుబ్ర: వీళ్ళు...వీళ్ళు.

రామ: సుబ్రహ్మణ్యానిది చాలా విశాల హృదయం.

పంతు: చెప్పు నాయనా.

సుబ్ర: మీరు...మీరు.

రామా: అవునండోయి. ఇన్నాళ్ళూ తటలేదు. ఇంకేం? సుబ్రహ్మణ్యం వున్నాడుగా.

అందరూ: అవును. వున్నాడుగా.

పంతు: రేపు మంచిరోజా.

సుబ్బా: పెళ్ళి చూపులు.

ముకుం: అలా వెర్రిచూపులు చూస్తావేం?

పంతు: చెప్పు నాయనా? మీ కులమేమిటి? గోత్రమేమిటి? మీ తండ్రిగారి పేరేమిటి?

రామా (చెప్తాడు)

పంతు: భేష్ ఇంకేం లక్షణంగావుంది.

సుబ్బా: అందులో ఆశయపరుడు.

పంతు: మరి నాకు అర్జంటుపని వుంది గాని, రామారావు రేపు తప్పకుండా... సాయంత్రం ఒకసారి కనబడు. వస్తానా.

సుబ్బా: పోయాడు.

రామ: బిలు యివ్వటం మరిచిపోయి నట్లుగా వెళ్ళిపోయాడు.

సుబ్ర: మీరింత నాటక మాడతారా? మీకు బుద్ధిలేదూ?

శేఖ: ఊరికనే, తమాషాకి, ఏడిపించాలని.

సుబ్ర: ఎవరిని?

శేఖ: వాడిని.


సుబ్బా: పాగు కాఫీలొచ్చి పాడుచేయాట. వీడు చేసిందేమిటి.

శేఖ: కనబడిన ప్రతివాడికీ పిల్లను అంటగడదామనుకుంటున్నాడు.

రామ: అంత వెధవన్నగా ఎవరున్నారిక్కడ?

సుబ్బా: ఓహో. అమోఘమైన మాట నేశావు.

శేఖ: హాలో ప్రతాప్...మీరు మాట్లా

ఆంధ్ర సేఫ్ కంపెనీ,

సరస్వతీ టాకీస్ రోడ్డు: విజయవాడ-1.

మావద్ద ఫైర్ ప్రూఫ్, నాన్ ఫైర్ ప్రూఫ్ ఇనుప పెట్టెలు, ఉక్కు బీరువాలు, క్యాష్ బాక్సులు, మరియు ఆఫీసు ర్యాకులు సరసమైన ధరలకు లభించును. ఆర్డరుపై ప్రత్యేక పనులు తయారు చేయగలము. వివరములకు వ్రాయండి.

NVKR-VJA

# ★ వెళ్లిపోయే వ్యక్తులు ★

ఉంటూండండి. ఇప్పుడే వస్తా.

సుబ్బా: మరొకడిని పట్టాడు.

రామా: ఇందాక మన దగ్గరకు వచ్చి వెళ్లు.

రాము: ఇంక మనదగరకు రాడు.

సుబ్బ: కొత్తగావచ్చిన వాళ్ళ దగ్గరకు 'హలో' అంటూ పనివున్నట్లు పోతాడు.

రాము: బేవర్సుగా ఎన్నిసార్లు తాగుతాడో కాఫీ.

సుబ్బా: ఓహో అమోఘమైన మాట చేశావు.

రామా: మీకు తెలుసా? మన ముకుందం నాటకశాఖలో రీసెర్చి చేస్తున్నాడు.

సుబ్బా: ఏమిటది?

సుబ్బ: ఏమిటేమిటి?

ముకుం: ఏదో కొంచెం.

సుబ్బా: రీసెర్చి అంటే?

ముకుం: అంటే మనకు నాటకాల థియేటరు ఎక్కువ కావాలంటే ఏమిచేయాలీ, పౌరాణిక నాటకాలనీ, చరిత్రాత్మక నాటకాలను ఎలా సంస్కరించాలీ, ఒక పద్యాన్ని ఎన్ని రకాలుగా పాడాలీ.

రామా: ఏదీ? ఆ పలనాటి కోడిపుంజు అన్న పద్యం మెల్లగా పాడు.

ముకుం: పా...ల...నా...టి...కో...డి...పుం...జు.

సుబ్బా: ఓహో వహ్వా.

ముకుం: ఇలాకూడా పాడవచ్చండీ.

సుబ్బ: అద్భుతం...అమోఘం.

ముకుం: మరి నేను వస్తానండీ. ఉద్యోగం వస్తుందో లేదో భగవంతుడి దయ.

సుబ్బా: పలనాటి కోడిపుంజుదయ.

రామా: చవటాయి. పదిరూపాయలు సంపాదించటం చేతకాదు. రీసెర్చి చేస్తున్నాడుట రీసెర్చి.

రాము: నాటకాలలో!

రామా: వీడు చూడని నాటకంలేదు.

రాము: బేవర్సుగా.

సుబ్బా: ఓహో వహ్వా.

సుబ్బ: ఎవరా అమ్మాయి?

రాము: అవును. ఎవరా అమ్మాయి?

రామా: అవునవును. ఎవరా అమ్మాయి?

సుబ్బా: మెడికల్ కాలేజి స్టూడెంటు.

రామా: కాఫీ తాగకుండా ఎవరికోసం చూస్తోంది?

సుబ్బా: పుంజుకోసం.

రాము: పలనాటి కోడిపుంజు.

రామా: పాడు చదువులొచ్చి పాడు చేస్తున్నాయి.

సుబ్బా: ఆడవాళ్ళని.

రామా: మా యింటిదగర ఒక అమ్మాయుంది.

సుబ్బా: చెప్పొద్దు.

సుబ్బ: అసలు ఆడవాళ్ళకు చదువులెందుకంట?

రామా: ఇదిగో. యిందుకే.

రాము: మగవాళ్ళంతా సీట్లుదొరక అఘోరిస్తూంటే.

సుబ్బ: ఈసారి బేవార్సు మాట ఉపయోగించటానికి వీలు కుదరలేదా?

సుబ్బా: ఓహో. వహ్వా?

రామా: టైమెంతయింది?

రాము: తొమ్మిది.

రామా: అరెరె. మా సిస్టర్కి ఫిజిక్స్ పుస్తకం తీసుకు వస్తానని చెప్పాను. వెళ్లాలి తరువాత కలుస్తా. వస్తా.

సుబ్బా: వెళ్ళిరా.

రామా: ఇడియట్. చదువులొచ్చి పిల్లల్ని పాడుచేస్తున్నాయట. వీడి సిసర్ సంగతి. వీళ్ళింటి దగ్గర ఒక అమ్మాయుందని చెప్పొస్తున్నాడు. వీడి యింట్లో అమ్మాయో?

రాము: హహహహహ

సుబ్బ: అదిగో పుంజు వచ్చాడు.

రాము: మీలో ఎవరైనా ఒక అయిదు రూపాయలుంటే ఇస్తారూ?

సుబ్బా: అరెరెరె.

సుబ్బ: సారీ. సారీ.

సుబ్బా: ప్రొద్దున్నే పది రూపాయలుంటే ప్రభాకరం పట్టుకెళ్ళాడు.

సుబ్బ: నేనే ఒక అయిదు రూపాయలు అడుగుదామనుకుంటున్నా.

రాము: పర్వాలేదు. ఏంచేస్తాం? వస్తారా? కాసేపు కూర్చుంటారా?

సుబ్బా: ఒక పదినిముషాలు కూర్చుని వస్తాం.

సుబ్బ: వస్తాం అను.

రాము: సరే. సాయంత్రం పబ్లిక్ గార్డెన్సుకు వస్తారుగా.

ఇద్దరూ: ఓ-కే.

రాము: అబ్బా-వస్తా.

సుబ్బా: ఎందరి దగ్గర యిలా తేరగా డబ్బులు లాగుదామని చూస్తాంటాడో.

సుబ్బ: వాడో ఒక బేవార్సు. అంటున్నా అంటాడు.

సుబ్బా: ఓహో-వహ్వా.

సుబ్బ: నీ సలహా కావాలోయ్.

సుబ్బా: అదేమిటి? ఒక్కసారి అమృతం త్రాగిన మొహం వేశావు.

సుబ్బ: ప్రేమించానోయ్.

సుబ్బా: ఎవరిని?

సుబ్బ: ఒక పిల్లను.

సుబ్బా: యింకా నయం. కోతి పిల్లనన్నావుకాదు.

సుబ్బ: ఏం చేయమంటావు?

సుబ్బా: పెళ్ళాడు.

సుబ్బ: బాబోయి. పెళ్ళి.

సుబ్బా: అవును. పెళ్ళి.

సుబ్బ: నాకు ప్రేమించటం వచ్చుగానీ పెళ్ళాడటం రాదే.

సుబ్బా: నాకు తోచింది చెప్పా.

సుబ్బ: సరే. ఆలోచిస్తా.

సుబ్బా: ఇంక వెళదామా?

సుబ్బ: ఇంక వెళదాము.

సుబ్బా: సరే. వస్తా.

సుబ్బ: వస్తా మరి.

సుబ్బా: (పోతూ) ప్రేమించాడుటా ప్రేమించాడు. నిక్షేపంలా కట్నం పుచ్చుకుని పెళ్ళిచేసుకోకుండా ప్రేమట ప్రేమట. హుస్సేన్ సాగర్ లో దూకమను.

సుబ్బ: (పోతూ) కోస్తాడు. వీడా దమ్మిడీ రాల్చేది? ప్రొద్దున్నే ప్రభాకరంగాడికి పది ఇచ్చాడుట. గ్యాసు గాడు.

కాఫీ హౌస్ లోని మనుషులు: ఎవరో వీళ్ళు. పత్తి బిడ్డుగాళ్ళలా వున్నారు. ★




సుఖజీవితసేవ

భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటి లేనికీర్తికి ఒక తార్కాణము.

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠరోగ నివారిణి - భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మ మిచ్చు అద్భుత సంజీవి - మేహరోగ నివారణ మాసె, లేహ్యము.

డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు.

5/22, మేల్ మాయిల్. (P. O.) N. A. Dt. S. India.